PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

సోమవారం 09-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 160 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ఇది గ్రేట్ న్యూస్..

- భారత్--అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు
- ఇది రెండు దేశాలకు గ్రేట్ న్యూస్ అని ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఒప్పందానికి కృషి చేసినందుకు ట్రంప్‌కు మోదీ కృతజ్ఞతలు
- భారత ఉత్పత్తులపై 50% సుంకాలు ? 18%కు తగ్గింపు
- భారత్ నుంచి 500 బిలియన్ డాలర్ల దిగుమతులకు అమెరికా అంగీకారం
- భారత ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశం



భారత్– అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు . ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.
“భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. 2లో..

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్.. పట్టుకున్న కోస్ట్‌గార్డ్



నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి 2లో..

## హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్: నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ నుంచి దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగి భవనానికి వ్యాపించాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణంగా తెలుస్తోంది. ఘటనాస్థలికి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. 2లో..



## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి: రామ్మోహన్ నాయుడు



రాజమహేంద్రవరం: 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు(ఝఎఎశీష్ట్రుఱ ఛీఱఱఎఐ) అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగిందని పేర్కొన్నారు. వచ్చే 20ఏళ్లు 7శాతం వృద్ధి రేటు కొనసాగించేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని చెప్పారు.
రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని తెలిపారు. 2లో..

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్‌ఎస్ చీకటి ఒప్పందం: సీఎం రేవంత్‌రెడ్డి

- పరిగిలో జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతోంది అని వెల్లడి
- అప్పులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం
- ఎన్నికల్లో పోటీ చేయలేక చీకటి ఒప్పందాలకు దిగుతున్నాయని విమర్శ
- ఫెవికాల్ బంధంలా భాజపా--బీఆర్‌ఎస్ కలిశాయి అని వ్యాఖ్య

పరిగి: రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. “గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్‌ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్‌ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్‌ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్‌ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్‌ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్‌ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. 2లో..



## ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

- ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం
- అమరావతిలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవనానికి శంకుస్థాపన
- తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో నిర్మాణం



అమరావతి: దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన ‘అమరావతి క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ‘క్వాంటమ్ వ్యాలీ’ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. 2లో..

## మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం దుర్మార్గం



- ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసింది
- గాంధీ పేరు తొలగించడం జాతిపితకు అవమానం
- రాష్ట్రంపై 5 వేల కోట్ల అదనపు భారం
- కాంట్రాక్టర్ల కోసమే కొత్త ఉపాధి చట్టం
- పాత పథకం పునరుద్ధరణ వరకు పోరాటం

తిరుపతి జిల్లా కోటపోలూరులో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రచ్చబండ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని షర్మిల రెడ్డి విమర్శించారు. పథకం నుండి గాంధీ పేరు తొలగించడం దారుణమని, మోదీ అభినవ గాడ్సేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2లో..

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు



2లో..

## కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?: కిషన్‌రెడ్డి



2లో..

# సంపాదకీయం

## సిజెఐ గారూ...కార్మికులు పురుగుల్లా చావాలా?

రిపబ్లిక్ దినోత్సవం నడిజామువేళ...దక్షిణ కోల్‌కతా సరిహద్దులోని నజీరాబాద్ ఆనందపూర్ గోదాముల సముదాయంలో కార్మికులు సజీవ దహనమైపోతున్న విషాదకాండ దేశాన్ని కలచివేసింది. మృత దేహాలను వెలికితీసే పని పూర్తి కావడంతో జనవరి 29 నాటికి ఈ మృతుల సంఖ్య 21కి చేరింది. మీడియాలో వచ్చే తాజా సమాచారాల ప్రకారమైతే మృతుల సంఖ్య కనీసం 31కి పెరిగింది. నిజానికి మొదట చెప్పింది కావాలని తగ్గించిన సంఖ్య. ఎందుకంటే జనవరి 29కే ఇంకా 28 మంది ఆచూకీ తెలియవలసి వుండింది. ఏదో తాత్కాలిక గుడారంలా ఉపయోగిస్తున్న ఆ గోదామును చుట్టుముట్టిన మంటలు చాలా భయానకమైనవి. బెంగాల్ రాష్ట్రం ఇరుగు పొరుగు జిల్లాల నుంచి తీసుకువచ్చిన వలస కార్మికులను ఆ గోదాములో బయటి నుంచి తాళాలు వేసి వుంచారన్న వార్త ఈ ఘటనలోని నేరస్త కోణాన్ని బయటికి తెచ్చింది. ఆ రాత్రి వారు గాఢ నిద్రలో వుండటంతో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై మరణించారు. ఏ విధంగానూ బయటికి వచ్చే మార్గం లేకపోయింది.

వారు దేశంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన 'వావ్ మోమో' స్నాక్స్‌ను తయారు చేసే కార్మికులు. ఆధునిక కాలంలో కొనసాగుతున్న భయానక బానిసత్వం ఏమిటో ఈ ఘటన కళ్లకు కట్టింది. అలాంటి బ్రాండ్ల వెనక ఎంత ఘోరమైన దోపిడీ దాగివుందీ తెలుస్తుంది. ఇవి కేవలం ప్రమాదవశాన సంభవించిన మరణాలు కావని గ్రహించడం అవసరం. అంతు లేని లాభాల కోసం పాకులాడే అమానవీయ పద్ధతుల కారణంగా పాతుకు పోయిన ఒక హంతక వ్యవస్థకు ఈ ప్రాణాలు బలైనాయి.

ఎన్ని గంటలు పని చేయించాలి? అదనపు గంటలకు ఓవర్‌టైమ్ ఎంత చెల్లించాలి? కార్మికులు సంఘంగా ఏర్పడే హక్కులు ఇలాంటివేమీ అనుమతించకుండా కార్మికులకు సామాజిక భద్రతను నిరాకరించే వ్యవస్థ అది. ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ వంటి ప్రాథమిక కార్మిక హక్కులను కూడా వారికి లేకుండా చేస్తున్నారు. వారి కుటుంబాలకు చెప్పుకోదగిన ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేవు. మిఠాయి దుకాణాల వంటి చోట్ల బతికే అసంఘటిత కార్మికుల విషయంలోనూ ఇదే నిజం వర్తిస్తుంది. అగ్నిమాపక యంత్రాలు గానీ, అత్యవసర ద్వారాలు గానీ లేకుండా కనీసమైన గాలి, వెలుతురు సోకకుండా వారు పనిలో మగ్గిపోతుండాలి.

### ఆద్యంతం నిర్లక్ష్యమే

ఈ విషాదం తీవ్రత ఇంతటితోనే ముగిసిపోలేదు. ఘోరానికి కారకులైన నేరస్తులను బోనెక్కించేందుకు అధికారులు చిటికెన వేలు కూడా కదల్చలేదు. చెప్పుకోదగినన్ని రోజులు గడిచినా సరే యజమానులను అరెస్టు చేయలేదు. ప్రమాద స్థలాన్ని సందర్శించే అవకాశం లేకుండా మూసివేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కూడా విషాదం వాస్తవాలు బయటికి రాకుండా తొక్కిపట్టేందుకు తన వంతు దోహదం చేసింది.

కార్పొరేట్లు పర్యావరణ నిబంధనలను ఇష్టారీతిన ఉల్లంఘించడంలో...టిఎంసి రాష్ట్ర ప్రభుత్వం...వారితో కుమ్మక్కు అవుతుందనేది నిస్సందేహం. భూగర్భంలో చెత్త నిల్వ స్థలాలు, అంతర్జాతీయ ప్రాధాన్యత గల మాగాణి భూముల ఆక్రమణలు కూడా ఈ విషాదానికి ఎంతగానో కారణమైనాయి. మరోవైపున రాష్ట్ర కార్మికశాఖ కూడా తప్పనిసరిగా జరపాల్సిన తనిఖీలను, అగ్నిమాపక ఏర్పాట్లనూ పర్యవేక్షించకుండా నేరపూరిత నిర్లక్ష్యం వహించింది. ఈ వ్యవస్థాగత హత్యలకు రాష్ట్ర కార్మికశాఖ కూడా బాధ్యత వహించాల్సి వుంటుంది.

### సిజెఐ వ్యాఖ్యల్లో వాస్తవమెంత?

ఏమైనా అలాంటి దారుణమైన పని పరిస్థితులు పశ్చిమ బెంగాల్‌కే పరిమితమని అనుకోవడం పూర్తిగా తప్పే. అలాంటి పని పరిస్థితులు, వృత్తిపరమైన ఆరోగ్యం ఘోరంగా వుండటం దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఒకేలా వుంటుంది. ఏదైనా చెల్లిపోతుందనే వాతావరణంతో పాటు కార్మికుల భద్రత పట్ల ప్రతికూల భావన కూడా అల్లుకుపోయింది. ఇది అతి పెద్ద వర్గ సమస్య. కార్మికుల పట్ల ఈ ప్రతికూల భావన మరింత పెంచడం కోసం అన్నట్టు మాట్లాడారు భారత ప్రధాన న్యాయమూర్తి. అది కూడా సుప్రీం కోర్టులోనే. పెన్ తొఖిలాలర్ సంఘం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంలో ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. "నిజంగా దేశంలో ట్రేడ్ యూనియన్ల కారణంగా ఎన్ని పారిశ్రామిక సంస్థలు మూతపడ్డాయి? ఒక్కసారి వాస్తవాలు చూద్దాం. సంప్రదాయికంగా వస్తున్న పరిశ్రమలు ఈ జండా యూనియన్ల కారణంగా దేశవ్యాపితంగా ఎన్ని మూతపడ్డాయి? వాళ్లకు పని వుండకూడదు. ఈ ట్రేడ్ యూనియన్ నాయకులు...వారే... దేశంలో పారిశ్రామికాభివృద్ధి ఆగిపోవడానికి చాలా వరకూ కారణం."

చాలా పరుషమైన మాటలు. స్పష్టమైన మాటలు. దేశం మొత్తం మీద నెలకొన్న కార్మిక వ్యతిరేక వాతావరణాన్ని కళ్లకు కట్టే మాటలు. ఆ పేద వలస కార్మికులు 'వావ్ మోమో' వంటి కార్ఖానాల్లో బిచ్చాన్ని తలపించే వేతన కూలీతో, మృత్యు సన్నిధిని తలపించే పని పరిస్థితులలో గొడ్డుచాకిరిలో మగ్గిపోతున్నారంటే "పని చేయవద్దనుకోవడం" వల్లనేనా? జస్టిస్ సూర్యకాంత్ తన వర్గపరమైన వ్యతిరేకతతో మాట్లాడారని చెప్పవలసి రావడం విచారకరం. ఆయన మాటల్లో వ్యక్తమైన వ్యతిరేక భావన వాస్తవాలను చూడకుండా కళ్లు కప్పేసింది. "భారత దేశంలో పారిశ్రామిక వివాదాలు, మూసివేతలు, తొలగింపులు, లే ఆఫ్‌ల"పై లేబర్ బ్యూరో నివేదికలు చూస్తే పారిశ్రామిక మాంద్యానికి వాస్తవమైన కారణమేమిటో అత్యంత సమగ్రంగా చెబుతాయి. దేశంలో పారిశ్రామిక వివాదాలు గణనీయంగా తగ్గిపోయాయనీ, 2023లో వరుసగా 17వ ఏడాది తక్కువగా నమోదైనాయని ఆ బ్యూరో నివేదిక చెబుతున్నది. 2023 సెప్టెంబరులో కేవలం ముప్పై వివాదాలు మాత్రమే నివేదించబడ్డాయి. ఇది 2006కు పూర్తి భిన్నమైన పరిస్థితి. అప్పుడు అత్యధికంగా 432 పారిశ్రామిక వివాదాలు నమోదైనాయి. తర్వాత 2008లో 421, 2007లో 389 నమోదైనాయి.

మరోవైపున చట్టబద్ధంగానూ విరుద్ధంగానూ సాగుతున్న పరిశ్రమల మూసివేతలు యూనియన్లనేవి చాలా తక్కువగా వున్న,

## ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది.


ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది.

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి: రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని, పండ్లు కాసే సమయానికి కసాయికి అప్పగించవద్దని విజ్ఞప్తి చేశారు. పోలవరం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనవరిలో రూ.52 కోట్లు లాభాలు సాధించిందని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం: సీఎం రేవంత్‌రెడ్డి




పరిగి: రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. "గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది.

భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాల ముసుగులో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది" అని సీఎం హామీ ఇచ్చారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

## 'బూతుల' నాయకులకు పోలింగ్ బూత్‌లో సమాధానం చెప్పాలి: వెంకయ్యనాయుడు

విశాఖపట్నం (పెందుర్తి): బూతులు మాట్లాడే నాయకులకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో




సమాధానం చెప్పాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు (ఎవఅఝుఖుష్త్ర చీఖుఅఎబ) అన్నారు. విశాఖ జిల్లా పెందుర్తిలో శనివారం బాలాజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో వెంకయ్యనాయుడు పాల్గొని ప్రసంగించారు. కొంతమంది రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఫ్యాషన్ అయిపోయిందన్నారు. అలా మాట్లాడితే పేపర్లలో వేస్తారని భావిస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు సక్రమంగా మాట్లాడే సత్తాలేక తల్లిదండ్రులు, ఇంట్లో వాళ్ల గురించి మాట్లాడే దుస్థితి వచ్చిందన్నారు. అన్ని పార్టీల నాయకుల్లోనూ ఈ పరిస్థితి ఉందన్నారు. కొందరు పద్ధతిగా.. మంచిగా ఉంటున్నారన్నారు. అసందర్భ ప్రసంగాలు చేసే వారికి ప్రజలు నిశ్శబ్దంగా ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే అసెంబ్లీ, పార్లమెంటులో వారిని చూసి భవిష్యత్తు తరాలు మంచిని నేర్చుకుంటాయన్నారు. ఈ విషయాన్ని రాజకీయ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు.

## ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్‌నకు థాంక్స్: మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత్ - అమెరికా... మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు

తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దీన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు.

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్.. పట్టుకున్న కోస్ట్‌గార్డ్

మొదటిపేజీ తరువాయి

పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తో సహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు.వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి

కొత్తగా తెచ్చిన వీబీ గ్రామ్ జీ చట్టం పేదల పొట్టగొట్టేలా ఉందని, దీనికి మన్రేగాకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. మన్రేగాలో పనులను గ్రామసభలు నిర్ణయించేవని, కొత్త చట్టంలో కేంద్రమే నిర్ణయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిలో ఊపిరి తీయడమే కేంద్రం లక్ష్యమని, 125 రోజుల పని కల్పన పచ్చి అబద్ధమని తెలిపారు.

గ్రామ్ జీ చట్టం వల్ల ఏపీపై 5 వేల కోట్ల అదనపు భారం పడుతుందని, ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఈ భారాన్ని మోయలేదని షర్మిల రెడ్డి పేర్కొన్నారు. దీనికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారని, వైఎస్ఆర్ హయాంలో 1.10 కోట్ల కార్డులు ఉండేవని గుర్తుచేశారు. బడా కాంట్రాక్టర్ల కోసమే ఈ కొత్త చట్టం తెచ్చారని, పని గంటలను 12 గంటలకు పెంచడం దారుణమని ధ్వజమెత్తారు. పాత పథకాన్ని పునరుద్ధరించేవరకు కాంగ్రెస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

గజ్వేల్ : కేసీఆర్ పాలన వల్లే తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూముల ధరల పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు పాల్గొన్నారు. "ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచి పథకాలను బంద్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెదక్ జిల్లాకు నీరు అందుతోంది" అని అన్నారు.

బీఆర్ఎస్-కాంగ్రెస్ వర్గీయుల ఘర్షణ

హరీశ్‌రావు ప్రచారానికి రాక ముందే గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు ది

## కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. రేవంత్‌రెడ్డిని అడ్డుకున్నదెవరు?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (ఖఅంష్ఘుఅతీవఎఎఎ) డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా? ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు.

కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల సమస్యపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్

కొండాపురం: సామాజిక మాధ్యమాల్లో విద్యార్థులు తెలిపిన సమస్యపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలంలోని చల్లగిరిగెల గ్రామ విద్యార్థులు 3 కి.మీ దూరంలో ఉన్న గజ్జలవారిపల్లె ప్రాథమిక పాఠశాలకు విద్యా శాఖ ఏర్పాటు చేసిన ఆటోలో నిత్యం వెళ్తుంటారు. ఈమార్గం సరిగా లేకపోవడంతో వర్షాలు కురిస్తే నడవడానికి కూడా వీలు కాదు. వాహనాలు ఇరుక్కుపోతుంటాయి. స్థానిక అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో వారు పడుతున్న ఇబ్బందులను పోస్టు చేశారు. వీటిని చూసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి.. సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఆయన ఆదేశాలతో స్థానిక అధికారులు రూ.86 లక్షలతో ప్రతిపాదనలు చేయగా.. అనుమతులు వచ్చాయి.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**- రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించండి**
**- చేర్యాల మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో మహదేవుని శ్రీనివాస్**



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి, విద్యార్థి, యువత, మహిళ ఇలా అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచనలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి, అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్న విషయాన్ని పట్టణ ఓటర్లు గుర్తించి మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం చేర్యాల మున్సిపాలిటీ 03 వ వార్డ్ కొమ్ము రాజేశ్వరి నర్సింగ్ రావు, 10వ వార్డ్ తుమ్మలపల్లి లీలా సంజీవులు, మరియు 12 వార్డు షరీఫా బేగం మహ్మద్ ఖాజాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సభలో ప్రసంగించారు. మహిళలను మహాలక్ష్మి లుగా చూడాలన్న ఆలోచనతో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారంలోకి రాగానే ప్రారంభించామని తెలిపారు. సంవత్సరానికి 20,000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేస్తామని ప్రకటిస్తే అంతా నవ్వారు కానీ మేం ఇప్పటికే 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేసి చూపించామని తెలిపారు. పట్టణాల్లోని మహిళా సంఘాలకు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించి పరిశ్రమలు పెట్టించి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని పేద, బలహీన వర్గాల కోసం ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచన చేస్తుంది. అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం ఒక్కో ఇంటిని 5 లక్షలతో నిర్మిస్తున్నాం అందుకు గాను 22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, చేర్పులు మార్పులు చేయలేదు కానీ, మేము అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉంటే 1.02 లక్షల కుటుంబాలకు సకాలంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం మహిళల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చార్జీల డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. కుటుంబాలకు డబ్బు ఆదా అయితే వారు కుటుంబ సభ్యుల విద్య, ఆరోగ్యం, ఆహారం కోసం ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుందని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక ఆపద వచ్చి పడితే పది లక్షల వరకు రాజు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పక్షాన బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించండి అని ఓటర్లకు మహదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మరియు కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలపై పకడ్బందీగా నిఘా.

**- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి.**
**- ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు.**
**- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**
**- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ భద్రత ఏర్పాట్లు.**
**- ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదు.**



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్రచారి..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు.ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు సిరిసిల్ల మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశిస్తున్నాం.సిరిసిల్ల ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం.

## బీఆర్ఎస్ అభ్యర్థి గీతాంజలి గెలుపు కోసం ప్రజలు ఏకం కావాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న దుర్బుద్ధిని ఎండగట్టాలి**
**- బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మీస పార్వతి**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణంలోని రెండవ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి కమలాపురం గీతాంజలిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీస పార్వతి అన్నారు. గత 5 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ విద్యావంతురాలుగా 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కవలపురం గీతాంజలి సేవలను గుర్తించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి టికెట్ కేటాయించినట్లు తెలిపారు. ఆమెకు టికెట్ ఇవ్వడాన్ని ఓర్వలేని ప్రత్యర్థి పార్టీయైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆర్థిక బలంతో అనేకసార్లు పోటీలో నిలబడుద్దని భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. వెనక్కి తీసుకోకపోవడంతో ఏదో రకంగా దెబ్బతీయాలని దూరుద్దేశంతో కానిస్టేబుల్ రమేష్ కోసం ప్రచారం చేస్తున్నాడని తప్పుడు సమాచారం ఇచ్చి సస్పెన్షన్ వేయడం అత్యంత బాధాకరమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా ప్రజల బలంతోగీతాంజలికి ప్రజలు నీరాజనం పలుకుతుంటే ఓర్వలేకనే దుర్బుద్ధితో కాంగ్రెస్ నాయకులు సస్పెండ్ చేయించారని ఆరోపించారు. సస్పెండ్ చేయించిన మాత్రాన ప్రజల గుండెల్లో గెలవలేరని, ప్రజలచేత తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ గీతాంజలికి ప్రజలు మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## చేర్యాల మున్సిపాలిటీ 2వ,6వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేర్యాల పట్టణంలోని 2 వ,6వ వార్డుల్లో తెలంగాణ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలను చూసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిచిన అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. గత గులాబీ పార్టీ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ప్రజలు గుర్తు చేసుకొని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని చేర్యాల పట్టణాన్ని అభివృద్ధిలో బాటలో నడిపించాలని కోరడం జరిగింది. గత ఐదేండ్లలో చేర్యాల మున్సిపాలిటీలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారాలను చూపిస్తామని ఈ అన్నారు. రెండవ వార్డు అభ్యర్థిని ముస్త్యాల తేజ సంజీవులుని ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముస్త్యాల కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగన్నపేట లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిన


మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 గంభిరావుపేట మండల రిపోర్టర్



రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పిట్ల ఎల్లం మరియు ఉప సర్పంచ్ నర్సింలు వార్డ్ సభ్యులు వెంకటస్వామి మరియు బిజెపి సీనియర్ నాయకులు బంధారపు దేవేందర్ గౌడ్ తంగళ్ళపల్లి ప్రభాకర్ శెరుపల్లి శ్రీనివాస్ పరకాల శ్రీనివాస్ గౌడ్ బట్టు భాస్కర్ బిజెపి కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## జ్యోతిష్యం చెబుతూ వందల కోట్లు సంపాదన అక్రమ సంబంధంతో జైలు జీవితం

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 08 ప్రతినిధి



కర్ణాటక జ్యోతిషుడు కమలాకర్ భట్ ఫ్లాష్ బ్యాక్ అంతా సినిమా స్టోరీనే... తమలపాకులు, మరమరాలు అమ్మిన ఆయన జ్యోతిష్యుడు అయితే లైఫ్ సెట్ అవుతుందనే ఫ్రెండ్ సలహాతో 2005లో కేరళలో జ్యోతిష విద్య నేర్చాడు.త్వరగా పాపులరవ్వాలని టీవీ ల్లో ఆస్ట్రాలజీ చెప్పాడు.సమస్యలున్న వారిని తీసుకొచ్చేఏజెంట్లకు కమీషన్ ఇస్తూ వందల కోట్ల రూపాయలు పోగేశాడు.ఏజెంట్ సుచిత్రతో అక్రమసంబంధం సాగిస్తూ, అడ్డుగా ఉన్నారని ఆ కుటుంబంపై గతవారం దాడి చేయించి జైలుకెళ్లాడు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



చేర్యాల ప్రగతి విద్యానికేతన్ నందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవమును నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధించిన విధానం చాలా ఆకట్టుకుంది.కలెక్టరుగా కరీమున్నీసా,డిఈఓ జానీ రిజ్వాన్ యంఈఓ నిహిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కరెస్పాండెంట్ ఈశ్వర్ స్కూల్ ఇంచార్జ్ శివరంజన్ పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ,మరియు పాఠశాల ఇంచార్జ్ మల్లారెడ్డి, పాఠశాల సిబ్బంది తో పాటు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తదుపరి బహుమతుల ప్రధానం జరిగింది.

## కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు పాటి రాజం 87వ జయంతి..

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 గంభిరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటీ రాజశీ 87వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ పాటీ రాజశీ మాజీ విద్యా శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గవర్నమెంట్ హాస్పిటల్ ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది లింగన్నపేట గంభీరావుపేట బ్రిడ్జి కట్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రసన్న సాయి ప్రణీత ప్రేమ్ కుమార్ జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం వార్డ్ సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు కూర సురేష్ మల్యాల రాజ్వీర్ దోసల ఉపేంద్ర దోసల విజయ్ కుమార్ దోసల రామచంద్రం తోలేటి సుదర్శన్ దోసల ప్రేమ్ కుమార్ గొల్ల నిశాంత్ షెరిపల్లి భానుచందర్ శేరి పెల్లి బాలకిషన్ పాటీ నితిన్ కుమార్ మద్దెల బాలరాజు చంద్రయ్య పాటి కైలాసవ్వ షేర్ పెల్లి ఈరబాయ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మదేవి కి చలి బోనాలు...

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 గంభీరావుపేట మండలం రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఆదివారం మాల కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మదేనికి చలి బోనాలు తీయడం జరిగింది గ్రామంలో అందరూ చల్లగా ఉండాలని దీవించాలని పోచమ్మకు చలి బోనాలు తీయడం జరిగింది ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా చలి బోనాలు మాల కుల సంఘం తరఫున తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వార్డ్ మెంబర్ల పోరం మాజీ అధ్యక్షులు బండ రమేష్ మరియు మాల కుల పెద్ద సంఘ సభ్యులు మరియు వార్డు సభ్యులు చెరుపెల్లి సాగర్ అనంత భారతి యూత్ నాయకులుచెరుపల్లి సతీష్ బండ భరత్ చెరుపల్లి చంద్రం అనంత నరసింహులు మహిళలు కుల సంఘం నాయకుడు పాల్గొన్నారు

## రాజ్యాంగం హక్కునిస్తే.. రాజకీయం పొట్టకొట్టింది!

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రజాస్వామ్యం అంటే ఇదేనా ఆ మహిళకు పోటీ చేసే హక్కు రాజ్యాంగం ఇస్తే... భర్త ఉద్యోగం తీసే అధికారం డబ్బు ఇచ్చింది! ఇదేనా మనం కోరుకున్న ప్రజాస్వామ్యం”నేటి రాజకీయ వ్యవస్థ ముఖం మీద కొట్టినట్టున్న ఒక చేదు నిజం. ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుంది. కానీ, ఆ హక్కును వినియోగించుకున్నందుకు ఒక కుటుంబం తమ జీవనాధారాన్ని కోల్పోవాల్సి రావడం ఎంతవరకు సమంజసం...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కుల, మత, లింగ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కల్పించింది.ముఖ్యంగా మహిళలు వంటింట్లో మాత్రమే కాదు, చట్టసభల్లోనూ అడుగుపెట్టాలని, రాజకీయంగా ఎదగాలని మనం నిత్యం ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఒక మహిళ ఎన్నికల్లో పోటీ చేయాలనుకోవడం ఆమె “రాజ్యాంగబద్ధమైన హక్కు”. దాన్ని గౌరవించడం ప్రజాస్వామ్య కనీస బాధ్యత....దురదృష్టవశాత్తు, నేటి రాజకీయాలు “సేవ” అనే పదం నుండి “అధికారం”, “అహంకారం” వైపు మళ్లాయి. ఒక వ్యక్తి (భార్య) తమకు వ్యతిరేకంగా పోటీకి దిగిందని, ఆ కోపాన్ని ఆమె భర్త ఉద్యోగంపై చూపించడం పిరికిపంద చర్యే అవుతుంది.?పోటీని పోటీగా ఎదుర్కోవాలి కానీ, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీయకూడదు.?భర్త ఉద్యోగం తీసేయడం ద్వారా ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం, వారిని లొంగదీసుకోవాలనుకోవడం ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనం.

# ఆకట్టుకున్న 'దేవార్చన' భరత నాట్య నృత్య ప్రదర్శన.

మేకార్తి దినపత్రిక



పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్దం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# మియాపూర్‌లో నేడు ఘనంగా బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం..

- లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం..



మేకార్తి దినపత్రిక

ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో భారీ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. క్రీడల పట్ల యువతకు ఆసక్తిని పెంపొందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంటును ఆదివారం ఉదయం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. అనంతరం పోటీలలో గెలిచిన విజేతలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుపబడును. టోర్నమెంట్ వివరాలు:నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ నేతృత్వంలో జరుగుతాయి. వేదిక: ఫ్రెండ్స్ బాడ్మింటన్ కోర్టు, శ్రీ ఆరోబిందో కాలనీ, జె పి నగర్, మియాపూర్, హైదరాబాద్. ఈ క్రీడా పోటీలకు స్థానిక యువత, బాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.

# శ్రీనివాస్ ను సన్మానించిన ఎస్ సి ఎస్ టి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు సత్యం

మేకార్తి దినపత్రిక



తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ములుగు మండల కేంద్రానికి చెందిన తూర్పుంటి శ్రీనివాసును ఘనంగా ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే సత్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు సత్యం మాట్లాడుతూ అట్టడుగు వర్గాలలో పుట్టి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరి ఎన్నో పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు తాడెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 6 వ వార్డ్ లో స్వతంత్ర అభ్యర్థి కేతోజి కరుణ ఇంటింటి ప్రచారం

మేకార్తి దినపత్రిక



గజ్వేల్ ప్రజ్ఞపూర్ 6 వ వార్డు ప్రజలు స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మా అమ్మ కేతోజి కరుణను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కేతోజి వినోద్ కుమార్ అన్నారుసిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేతోజి కరుణ ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా కేతోజి వినోద్ కుమార్ మాట్లాడుతూ మీకు నిరంతరం అందుబాటులో ఉంటూ మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని, అవకాశం ఇవ్వండి ఓటు వేయడం మీ వంతు అభివృద్ధి చేయడం మా వంతు మీరూ అందరూ ఆశీర్వదించాలని కోరారు, ఆరో వార్డులో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తామని అన్నారు,. కౌన్సిలర్ అభ్యర్థి గా మ అమ్మ కేతోజి కరుణ మీ ముందుకు వస్తున్నారని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని చెప్పారు 6 వ వార్డ్ ను గత 10 సంవత్సరాల నుండి ఎ ప్రభుత్వం పట్టించుకునే నాథుడే లేడు కాబట్టి నేను ఇవి చేయడానికి ముందుకు వస్తున్నామని మీరు ఆదరించి 6,వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ 18వ వార్డు అభ్యర్థి శెట్టుపల్లి రఘురాం విస్తృత ప్రచారం

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో రాజకీయం అంటే అధికారం కాదని, అట్టడుగు వర్గాలకు అండగా నిలబడే ఒక గొప్ప అవకాశం అని నమ్మి జనంలోకి వచ్చానని, యువ నాయకుడు శెట్టిపల్లి రఘురాం పేర్కొన్నారు. ఒకవైపు సుఖవంతమైన ఉద్యోగం, మరోవైపు అండగా నిలిచే కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ, వాటన్నింటినీ వదిలి ప్రజల కోసం ప్రజల మధ్య ఉండాలనే సంకల్పంతో రాజకీయ బాట పట్టానన్నారు. నేడు అశ్వారావుపేట మున్సిపాలిటీ 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తూ అండదండలు అందించాలని కోరుతున్నారు. చదువుకున్న చదువుకు తగ్గట్టుగా మంచి ఉద్యోగంలో స్థిరపడిన రఘురాం, కేవలం తన ఎదుగుదల కంటే పది మందికి సాయపడటంలోనే తృప్తి ఉందని భావించారు. తన ఊరి ప్రజల కష్టాలు, వార్డులోని సమస్యలు చూసి చలించిన ఆయన, యువత తలచుకుంటే మార్పు సాధ్యమని నిరూపించేందుకు ఎన్నికల బరిలో నిలిచారు. 18వ వార్డులో ప్రతి గడపకూ ఆయన సుపరిచితులే నామినేషన్ వేసిన నాటి నుండి నేటి వరకు ఆయన చేస్తున్న ప్రచారం ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. నేను మీ ఇంట్లో బిడ్డను మీ కష్టసుఖాల్లో తోడుండే అన్నను, తమ్ముడిని. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి 18వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను అంటూ ఆయన చేస్తున్న అభ్యర్థన ఓటర్ల మనసు గెలుచుకుంటోంది.? ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కారు గుర్తుపై పోటీ చేస్తున్న రఘురాం సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడమే తన ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. ముఖ్యంగా ?బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటం వార్డులో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు కల్పన. ?యువతకు మార్గదర్శకంగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ?అశేష జనవాహిని మద్దతు కూడగట్టడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా రఘురాంకు వార్డు ప్రజల నుండి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఆయనకు మంగళహారతులు పడుతూ దీవిస్తున్నారు. యువత అంతా ఏకమై మన రఘురాంను గెలిపించుకుందాం అంటూ స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అశ్వారావుపేట 18వ వార్డు భవిష్యత్తు మారాలన్నా, అభివృద్ధి పరుగులు తీయాలన్నా అంకితభావం కలిగిన శెట్టిపల్లి రఘురాం వంటి యువ నాయకత్వం అవసరమని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, రఘురాంను భారీ మెజారిటీతో గెలిపించి, వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరుతున్నారు.

# అశ్వారావుపేట మార్పు కోసం వస్తున్న యువ కెరటం

- 7వ వార్డు బరిలో కొల్లి రవికిరణ్

మేకార్తి దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న యువనేత, ప్రముఖ జర్నలిస్ట్ కొల్లి రవికిరణ్ పేరు ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఒకప్పుడు రాజకీయాలను శాసించిన అనుభవం, ప్రజల గొంతుకగా మారిన నేపథ్యం ఆయనను గెలుపు దిశగా నడిపిస్తున్నాయి. ?అనుభవం, పోరాటం, ఆశయం కలిగిన ?కొల్లి రవికిరణ్ అంటే కేవలం ఒక అభ్యర్థి మాత్రమే కాదు, అశ్వారావుపేట ప్రజల సమస్యల పై నిరంతరం గళమెత్తే ఒక ధీశాలి గతంలో ఎంపీటీసీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఆయనకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. గత పంచాయతీ ఎన్నికల్లో కొన్ని రాజకీయ శక్తుల కుట్రలు, అక్రమాల వల్ల స్వల్ప మెజార్టీతో సర్పంచ్ పదవికి దూరమైనప్పటికీ అధైర్యపడకుండా ప్రజా క్షేత్రంలోనే ఉంటూ యూత్ ఐకాన్ గా ఎదిగారు. అశ్వారావుపేట గడ్డపై దొరల గడీల పెత్తనాన్ని సహించే ప్రసక్తే లేదంటూ రవికిరణ్ చేస్తున్న గర్జన ఓటర్లలో ఆలోచన రేకెత్తిస్తోంది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, క్షుద్ర రాజకీయాలకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా దుమ్ము, ధూళిలో మగ్గుతున్న ప్రజలకు నాణ్యమైన రోడ్లు, మౌలిక వసతులు కల్పించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. ?7వ వార్డు అభివృద్ధికి పక్కా ప్రణాళిక ?భారత రాష్ట్ర సమితి



(బిఆర్ఎస్) అభ్యర్థిగా గెలిస్తే 7వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని రవికిరణ్ హామీ ఇస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు మౌలిక వసతులు మురుగు కాలువలు, వీధి దీపాలు, మరియు సిసి రోడ్ల నిర్మాణం, దోపిడీ శక్తుల నుండి అశ్వారావుపేటను కాపాడి సామాన్యుడి రాజ్యానికి బాటలు వేస్తానని, మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా వార్డు ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కొల్లి రవికిరణ్ కు కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజా సమస్యలపై పోరాడిన జర్నలిస్ట్, ఇప్పుడు నేరుగా ప్రజా ప్రతినిధిగా మీ ముందుకు వస్తున్నారు. 7వ వార్డు బాగుపడాలన్నా, అశ్వారావుపేట ఆత్మగౌరవం నిలబడాలన్నా కొల్లి రవికిరణ్ విజయం అనివార్యమని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న డా. సత్యం శ్రీరంగం."

మేకార్తి దినపత్రిక

" ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం – టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం.""అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని సత్యం శ్రీరంగం పిలుపు." మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో టీపీసీసీ అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాశమైలారంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని అనంతరం 19వ వార్డు అభ్యర్థి లచ్చగౌని సరిత సుధాకర్ గౌడ్, 20వ





వార్డు అభ్యర్థి జ్యోతి లక్ష్మారెడ్డి లకు మద్దతుగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు గృహాలకు ఉచిత విద్యుత్, అర్హులైన రైతులకు రూ. 2లక్షలలోపు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, రూ. 500 లకే వంట గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింది అన్నారు. ముక్యంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భవాని గౌడ్, టి. శ్రీనివాస రెడ్డి, మోతే రాములు, శంకర్, సిహెచ్ రాములు, ఈశ్వర్, కృష్ణ రాజపుత్, గోవింద్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్ లో మహాత్మ పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయాడానికి ప్రయత్నించిన దుండగులను అరెస్టు చేయాలి.

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



మేకార్తి దినపత్రిక

తొలి తరం సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లపూర్ లో మహాత్మా జ్యోతి రావుపూలే విగ్రహన్ని మతోన్మాద శక్తులు దాడి చేసి కాళ్ళతో తన్ని అవమానించడం సిగ్గు చేటన్నారు. చత్రపతి శివాజ్ హరాజ్ చరిత్ర ను సమాజానికి చాటిన మహనీయుడు మహత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. తన బార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పి టిచర్ గా మార్చి ఆమె దగవాతా మహిళకు చదువు నేర్పించిన మహనేత విగ్రహం ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారు ముఖ్య పూలే చరిత్ర ను తెలుసుకొవాలన్నారు. ప్రభుత్వం దుండగుల పై రాజద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏగొండ స్వామి డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గం

- అత్యాశకు పోయి ఇబ్బందుకు లోనూకాకూడదు
- సైబర్ నేరాల నివారణకు జిల్లా పోలీసులతో కలిసి నడవండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

మేకార్తి దినపత్రిక



ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో ఆన్లైన్ మోసాలు అతిపెద్ద సమస్యగా మారాయి. సైబర్ నేరాల నుండి ప్రజలను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో "సైబర్ జాగృత దివాస్", ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గడిచిన సంవత్సర కాలంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1050 సైబర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన రూ. 35.72 కోట్లలో నుండి రూ. 7.36 కోట్లను హోల్డ్ చేసి, తిరిగి బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి కొత్త పద్ధతుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని అనవసర లింక్ లను ఓపెన్ చేసి, ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్యయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఖజూని ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని ఎస్పీ సూచించారు.

# కోహిర్ మున్సిపల్ ఎన్నికలలో 6వ వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయం..

- ప్రచారం లో దూసుకుపోతున్న మొహమ్మద్ అహ్మద్ అలీ.

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మున్సిపల్ ఎన్నికల వేళ కోహిర్ పట్టణంలో రాజకీయ వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాన్య ప్రజల మనిషిగా పేరుగాంచిన మొహమ్మద్ అహ్మద్ అలీ 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి తన ప్రచారంలో జోరు పెంచారు. ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో ప్రచార పర్వాన్ని కొనసాగిస్తూ, వార్డులో తిరుగులేని ఆదరణను పొందుతున్నారు. తన ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రూ. 500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో తెచ్చిన మార్పును ఆయన ప్రజలకు గుర్తు చేస్తున్నారు.అభివృద్ధే లక్ష్యం - అహమ్మద్ అలీ "6వ వార్డు సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. మున్సిపాలిటీ



నిధులను సక్రమంగా వినియోగించి, వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు మరియు వీధి దీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాను" అని అహమ్మద్ అలీ ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పట్టణాల రూపురేఖలు మారతాయని, హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. విశేష స్పందన అహమ్మద్ అలీ ప్రచారానికి వార్డులోని మహిళలు, వృద్ధులు మరియు యువత నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఆయన వెంటే ఉంటూ స్థానిక కార్యకర్తలు "కాంగ్రెస్ జిందాబాద్" నినాదాలతో వార్డును హోరెత్తిస్తున్నారు. నాయకుడిగా ఆయనకున్న అనుభవం వార్డు అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య.

మేకార్తి దినపత్రిక



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్-జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్ములు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్స్ -2026

- ఏ.పి.పి.ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.జలందర్ రెడ్డి సహకారం

మేకార్తి దినపత్రిక






సివికే అచ్చంపేట కప్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించే... సివికే అచ్చంపేట కప్ ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ని ఈరోజు అచ్చంపేట రాజీవ్- ఎన్టీఆర్ స్టేడియం లో డీసీసీ అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను జరుపుకోవడం చాలా మంచి అవకాశం అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి క్రీడల పోటీల్లో పాల్గొంటున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించారని, ఎన్టీఆర్ స్టేడియం ను అన్ని రకాలుగా అంగులతో వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో స్టేడియం నిర్మాణం నిర్మించడం జరుగుతుంది. క్రీడాకారులు ప్రేక్షకులు అందరూ ఈ యొక్క క్రీడలపాటిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, రాంబాబు, కొరే రేణయ్య , రవీందర్, కొండూరు శేఖర్, సీనియర్ క్రీడాకారులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
16

# గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలు

- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టిని పెట్టిందని అంతేకాకుండా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను కూడా పెంచిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఒక్క చదువులోనే కాదు క్రీడారంగంలో కూడా ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, గురుకుల పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 12వ వార్డులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరు.

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ స్థానిక మున్సిపల్ పట్టణం 12వ వార్డులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పి.అశ్విని - సందీప్ కుమార్ కుమార్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి మాజీ డి సి సి అధ్యక్షులు శ్రవంతి అరువింద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ డి సి సి అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్ల రూపాయలతో సాగిన అభివృద్ధి పనులే నేటికీ కనిపిస్తున్నాయనీ, గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమం, క్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని, అభివృద్ధి కావాలంటే మళ్లీ బిఆర్ఎస్కే అవకాశం ఇవ్వాలని అశ్విని -సందీప్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డి సి సి శ్రవంతి అరువింద్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 12వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో పర్యటన సందర్భంగా 11వ వార్డులో ప్రజలతో మమేకమై వారి తో కూర్చొని సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

- 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గూడెం కల్పనా నాగరాజ్

మేకార్తి దినపత్రిక



రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు . జోగిపేట మున్సిపాలిటీ లో ఇంటింటికి ప్రచారం చేపట్టారు . ఓటర్ల ను కలసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి , మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య , వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషి ని వివరించారు . అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ ని విద్య , వైద్య కేంద్రాల హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు . జోగిపేట లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్యకర్తలను , పార్టీ శ్రేణులను మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# మున్సిపల్ ఎన్నికలలో 3వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగారావేస్తాం

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి తన ప్రచారంలో ఇంటింటికి జోరు పెంచారు. వార్డులో తిరుగులేని ఆదరణను పొందుతున్నారు. తన ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు సామాన్యుల జీవితాల్లో తెచ్చిన మార్పును ఆయన ప్రజలకు గుర్తు చేస్తున్నారు."3వ వార్డు సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా వినియోగించి, వార్డులో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు వీధి దీపాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాను" శ్రీకాంత్ ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పట్టణాల రూపురేఖలు మారతాయని, హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.శ్రీకాంత్ ప్రచారానికి వార్డులోని మహిళలు, వృద్ధులు ఆయన వెంటే ఉంటూ స్థానిక కార్యకర్తలు "కాంగ్రెస్ జిందాబాద్" నినాదాలతో వార్డును హోరెత్తిస్తున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రి మరణంతో అనాధ అయిన అక్క తమ్ముడు...

మే కార్తి దినపత్రిక ఫిబ్రవరి 8న గంభీరావుపేట మండలరిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కట్ట శ్రీనివాస్ గుండెపోటుతో మరణించారు భార్య కట్ట సుమలత గత ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది అప్పటి నుండి భర్త శ్రీనివాస్ అన్నీ తనే ఇద్దరు పిల్లలను చదుకుంటూ జీవన సాగించాడు మూడు నెలల క్రితం గుండెపోటు వచ్చి ఆరోగ్యం బాగాలేక మంచానికి పరిమితమైనాడు ముదిరాజ్ కులస్తులు స్నేహితులు బంధువులు వారికి చందాలు పోగుచేసి హాస్పిటల్ లో చూపించారు అయినా శనివారం శ్రీనివాస్ మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు వారికి ఇల్లు కూడా లేదు వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్నారు పిల్లలను చూసి స్థానికులు కన్నీరు పెట్టుకుంటున్నారు దాతలు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# కరీంనగర్‌కు నిధులు తెచ్చింది నేనే ఎంపీ బండి సంజయ్

- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సంచలన వ్యాఖ్యలు



మేకార్తి దినపత్రిక
కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వినాయక నగర్ కమాన్, పాతబజార్ చిన్న హనుమాన్ టెంపుల్ చౌరస్తా, విద్యానగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో బీజేపీ విస్తృత ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ 10వ డివిజన్ అభ్యర్థి డి.శంకర్, 11వ డివిజన్ అభ్యర్థి పండుగ స్వప్న, 55వ డివిజన్ అభ్యర్థి గుగ్గిళ్లపు మంజులా రమేశ్, 37వ డివిజన్ అభ్యర్థి కోడూరి ఏపీపీ చంద్ర, 48వ డివిజన్ అభ్యర్థి కర్రె పద్మ అనిల్, 21వ డివిజన్ అభ్యర్థి కొండపల్లి సతీష్, 22వ డివిజన్ అభ్యర్థి బండ రమణారెడ్డిలను గెలిపించాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రజలను కోరారు. కరీంనగర్‌లో వాడవాడలో కనిపిస్తున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధుల ఫలితమేనని ఆయన స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనీ చేయలేని కాంగ్రెస్, రాబోయే మూడేళ్లలో ఏదో చేస్తామని చెప్పడం కేవలం అపోహేనని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కోసం రూ.50 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికలు పూర్తయిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కేంద్రంతో మాట్లాడి తానే నిధులు తెచ్చినప్పటికీ, కొందరు వాటిని తామే తెచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. కరీంనగర్‌కు తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో బుక్లెట్ ముద్రించి ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. కేంద్ర నిధులతో వాడ, ఆ వాడ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్‌కు మరిన్ని నిధులు రావాలంటే, మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించి మేయర్ పీఠాన్ని బీజేపీకి కట్టబెట్టాలని ఎంపీ బండి సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# గెలిపించండి అభివృద్ధి పదంలో నడిపిస్తా..!

-2వ వార్డ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి సంపత్ కుమార్



మేకార్తి దినపత్రిక
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా రెండో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాగరిగారి సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజల ను మోసం చేసిందన్నారు కోహీర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్తారు అన్నారు. ఇంటి ఇంటి ప్రచారం లో తనకు మంచి ఆదరణ వస్తుంది అన్నారు. ఎన్నీకలో విజయకేతానం ఎగారావేస్తాం అని ఆశభావం వ్యక్తం చేశారు. కోహీర్ మున్సిపల్ ఎన్నికల్లో పదహారు వార్డులలో బి ఆర్ ఎస్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని కోరారు. ప్రచారం లో మాజీ ఏం పి టి సి నాగరిగారి అనిత సంపత్ లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



మేకార్తి దినపత్రిక
లక్ష్మీదేవి పల్లి :పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయ సమాకూరుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీలో గ్రామీణ కుటుంబాల జీవనోపాధి స్థాయి మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ అవసరాలకు సరిపడా ఆదాయం లభించడంతో పాటు పోషక విలువలు గల ఆహారం కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కోళ్లను శ్రద్ధతో, సరైన సంరక్షణతో పెంచుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 యూనిట్లను గాను, 50 మంది మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారులకి 10 కిలోల కోళ్ల దాణా తో పాటు అవసరమైన ఫీడర్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన ప్రాథమిక అంశాలు, కోళ్లకు అందించాల్సిన ఆహారం, నివాస ఏర్పాట్లు, వ్యాధుల నివారణ, టీకాల నిర్వహణ తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎన్ఎంఆర్ఐ, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. యోగేష్ దడేకర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని వివరించారు. ఐడీఓ గట్టుమల్ల డా. కపిల్ శర్మ పెరటి కోళ్ల పెంపకాన్ని దీర్ఘకాలిక జీవనోపాధిగా అభివృద్ధి చేసుకునే విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం పశు వైద్యులు డాక్టర్ ఆనందరావు, సంబంధిత శాఖల అధికారులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# తెలంగాణ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో భారీ అగ్నిప్రమాదం

- హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్
- మొదటి అంతస్తులో భారీగా ఎగిసి పడుతున్న మంటలు




మేకార్తి దినపత్రిక
హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనంలోని మొదటి అంతస్తులో మంటలు భారీగా ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే రెండు ఫైరింజన్లు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇది రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఐచీూ పరీక్షలు, ఫింగర్‌ప్రింట్ విశ్లేషణలో మంచి పేరుగాంచిన ఈ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరగడం పట్ల అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మూడో వార్డును నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతా

- బీఆర్ఎస్ అభ్యర్థి గంధె శ్రీనివాస్ ధీమా



మేకార్తి దినపత్రిక
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గంధె శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో జోరు చూపిస్తున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై తమ అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా గంధె శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడో వార్డు ప్రజలు తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన అనుభవంతో, మూడో వార్డును హుజురాబాద్--జమ్మికుంట మున్సిపాలిటీల్లోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఇతర వార్డుల్లో లేని ఆధునిక సౌకర్యాలు కూడా మూడో వార్డుకు తీసుకొస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి బాటలో మూడో వార్డును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని తెలిపారు. ఈ ఎన్నికల్లో మూడో వార్డులో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్ అధికారిక విడుదల



మేకార్తి దినపత్రిక
సంగారెడ్డి పట్టణంలోని టీజీఎమ్ఆర్జేసీ బాయ్స్ వన్ బైపాస్ సంగారెడ్డి నందు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవర్యులు ఐ×ూ నయీముద్దీన్ =ాజ బహుమతి జిల్లా కోఆర్డినేటర్ వసీం మరియు మిలీఫారం జనరల్ సెక్రటరీ ముక్తాన్ హుస్సేన్ ,మిలీఫారం వైస్ ప్రెసిడెంట్ రాసిద్ ఖాదర్ సయ్యద్ అబ్దుల్ రాఫె అల్తామష్ , మదర్సా ప్రధానోపాధ్యాయులు హుమర్ అబ్దుల్ హకీం మరియు ఇతర మత పెద్దలు సామాజిక కార్యకర్తలు మరియు వివిధ తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల యొక్క ప్రధానోపాధ్యాయులు ఫాల్గొన్నారు ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఉచిత నాణ్యమైన విద్యతోపాటు ఉచిత వసతి సౌకర్యం మరియు ఉచిత వైద్యం అందించబడుతుంది అని తెలియజేశారు.

# హుజురాబాద్ 20వ వార్డులో శ్రీదేవికి వెల్లువెత్తుతున్న మద్దతు

- ప్రచారంలో పాల్గొన్న పాడి కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని



మేకార్తి దినపత్రిక
రాజకీయ రంగంలో మహిళలు సమర్థ నాయకత్వాన్ని అందించగలరని కొయ్యడ శ్రీదేవి మరోసారి చాటిచెబుతున్నారు. గృహిణిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆమె, ప్రజాసేవపై స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. భర్త కమలాకర్ గౌడ్ ప్రజా ప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో రాజకీయాలు, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రతినిధిగా విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజాసేవలో చురుకుగా పాల్గొన్న కొయ్యడ శ్రీదేవి, మహిళా నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. మహిళగా, గృహిణిగా, ప్రజా ప్రతినిధిగా సమతుల్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ 20వ వార్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో పాడి కౌశిక్ రెడ్డి సతీమణి షాలిని పాల్గొని కొయ్యడ శ్రీదేవికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి గతంలో చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేస్తూ, అభివృద్ధి కొనసాగాలంటే ఆమెకే మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరారు. వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని కొయ్యడ శ్రీదేవి హామీ ఇస్తున్నారు. ప్రజాసమస్యల సాధనలో వెనుకడుగు వేయనని స్పష్టం చేయడంతో ఆమెపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. 20వ వార్డులో ప్రజాభిమానంతో కొయ్యడ శ్రీదేవి విజయం దిశగా దూసుకుపోతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పంట కాపలా కోసం వెళ్లిన రైతు మృతి

- కన్నీటి సంద్రంలో కుటుంబ సభ్యులు



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామానికి చెందిన మేతరి రాములు (50) అనే రైతు పొలం వద్దే కన్నుమూశారు. వివరాల్లోకి వెళితే ప్రశాంత్ కాలనీకి చెందిన మేతరి రాములు శుక్రవారం రాత్రి వేరుశనగ పంట కాపలా కోసం పొలం వద్దకు వెళ్లి పడుకున్నారు. ఉదయం ఎంత సమయం అయినా ఇంటికి రాకపోవడంతో ఆయన చిన్న కుమారుడు రవి పోలం వద్దకు వెళ్లి చూడగా మంచం పైన రాములు మిగతాజీవిగా పడి ఉన్నారు. గుండెపోటుతో నిద్రలోనే ఆయన ప్రాణాలు కోల్పోయి ఉంటాడని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంటికి పెద్ద దిక్కు అయినా ఆయన ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. నిద్రలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ఆస్తి కోసం పెంచిన తల్లిని చంపాలనుకున్న కసాయి కొడుకు



మేకార్తి దినపత్రిక
ఆత్మకూరు మండలం ఆత్మకూరు గ్రామంలో నిందితుడు అయిన సంగే రాజీవ్ s/ాశీ మొగిలి, ఏజ్ 44 ఇయర్స్,ఎస్సి /మాదిగ, కాలనీ ఆత్మకూర్ గ్రామం అను వ్యక్తి చిన్నప్పుడే తన తల్లి చనిపోవడంతో తన తండ్రి సంగె ఈశ్వర శారద ఔ/శీ మొగిలి, వయస్సు: 55 సం. లు ను వివాహం చేసుకున్నాడు. తన సవతి తల్లి పేరు మీద ఎస్సి-కార్పొరేషన్ లో ఎకరం.1.10 గుంటల భూమి వచ్చినది. గత సం. క్రితం నిందితుని కూతురు పెళ్లి సమయం లో తన కు పసుపు కుంకుమల క్రింద 15 గుంటల భూమి ఇస్తాను అని చెప్పినారు కానీ వారు ఇప్పటి వరకు కూడా ఇవ్వకపోవడంతో తన తల్లిని చంపితేనే అట్టి భూమి తనకు వస్తుంది అని నిర్ణయయించుకొని గత రెండు,మూడు రోజుల నుండి తనను చంపడానికి సమయంకోసం చూసి నిన్నటి రోజు తేదీ 06.02.2026 రోజున ఉదయం సుమారు 11.30 గంటల సమయాన ఇంటివద్ద ఎవరు లేని సమయం చూసి తన తల్లి సంగె ఈశ్వర ఇంటి వద్ద తన ఇంటి తాళం తీసున్న సమయం లో తన పథకం ప్రకారంగా సుమారు మూడు ఫీట్ల తెల్లని నవారు పట్టే తీసుకొని వచ్చి వెనుక నుండి తన మెడకు ఉరి బిగించి చంపాలనుకోగా తన ముక్కులో నుండి రక్తం రావడంతో తాను చనిపోయినదనుకొని తనను అక్కడే క్రిందపడేసి తనను చంపడానికి వాడిన నవారు పట్టేను అక్కడే దాచి పారిపోయినాడు. తనపై కేసు అయినదని తెలుస్కోనీ ఈ రోజు తేదీ 07.02.2026 రోజున పోలీస్ స్టేషన్ కి వచ్చి లొంగిపోయి పోలీస్ వారి ముందు నేరం ఒప్పుకోని తను సంగె ఈశ్వర ను చంపడానికి వాడిని నవారు పట్టే తన ఇంటివద్ద బాత్రూమ్ ప్రక్కన వున్నదని చెప్పి పోలీస్ వారిని అక్కడికి తీసుకొని వెళ్ళి చూపించగా అది తెలుపు రంగులో గల మూడు ఫీట్ల పొడవు, ఒక ఇంచు వెడల్పు గలదు. దానిని సీజ్ చేసి అట్టి నిందుతున్ని రిమాండ్ కు పంపించనైనది.

# త్యాగానికి ప్రతిరూపం మాత రమాబాయి అంబేద్కర్:

**ఘనంగా 128వ జయంతోత్సవ వేడుకలు: నిర్వహించిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లి స్వామి**

మేకార్తి దినపత్రిక



త్యాగానికి రూపం మాత రమాబాయి అంబేద్కర్ అని రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి128 వ జయంతిని ఘనంగా నిర్వహించిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ముందుగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బొల్లి స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి 1998 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని దబోల్ గ్రామంలో జన్మించారని ఆమె తండ్రి బికు దోత్రే వాళ్ళంకర్ తల్లి రుక్మిణి చిన్న వయసులోనే మరణించడం జరిగిందని అన్నారు. మాత రమాబాయి కి అంబేద్కర్ తో బాల్యంలోనే వివాహం జరిగిందని ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగిన తన ఉన్నతిలో భాగం కాలేకపోయినదని చివరకు కష్టాల కడలిలో సాధారణ జీవితాన్ని గడిపి భర్త ఉన్నత విద్యకు ఆసరాగా నిలిచిన ఆ మహనీయురాలి జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు దాగేటి కొమురయ్య, ఏఎంసీ డైరెక్టర్ కంపల్లి రాజేశం, అంబేద్కర్ అవార్డు గ్రహీత దేవి రాజలింగం, నాయకులు బొల్లి నందయ్య, మద్దునాల రాజమల్లు, సుంచు మల్లేశం, జేరిపోతుల నరసయ్య, పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్, బత్తిని సాగర్, ఐలేని శ్యామ్, మండిగం గోపీచంద్, బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల బాలికల ఖాళీ సీట్లకు బ్రోచర్ విడుదల

**నందిగామలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా 2026--27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం**

మేకార్తి దినపత్రిక



నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు గురుకుల పాఠశాల ముప్పాళ్ళ స్కూల్ యాజమాన్యం వారు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లకు బాలికల నుంచి మాత్రమే దరఖాస్తులు ఆహ్వానిస్తూ బ్రోచర్‌ను విడుదల చేశారు ఈ బ్రోచర్‌ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా అధికారికంగా ఆవిష్కరించడం జరిగింది. ఐదవ తరగతి 6వ 7వ 8వ 9వ 10వ తరగతులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ యాజమాన్యం తెలిపింది అప్లికేషన్ ఫీజుగా 100 రూపాయలు నిర్ణయించినట్లు వెల్లడించారు దరఖాస్తు చేసుకునే తేదీలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు చివరి తేదీగా పేర్కొన్నారు ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశ పరీక్ష మార్చి 1న నిర్వహించనున్నట్లు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష మార్చి 2న జరగనున్నట్లు తెలిపారు ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ముప్పాళ్ళ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ 9704550065 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు

# మహాశివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మేకార్తి దినపత్రిక

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం



సందర్భంగా శ్రీ సాంబమూర్తి దేవాలయం లో ఫిబ్రవరి 10.వ తేదీ నుండి 15.వ తేదీ వరకు జరిగే జాతర మహోత్సవానికి హాజరు కావాల్సింది గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించి నా ఆలయ కమిటీ చైర్మన్ పెరిక రవీందర్ కమిటీ సభ్యులు అనంతరం జాతర సంబంధించిన వాల్ పోస్టర్స్ ను మాజీ మంత్రి కొప్పుల ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సాంబమూర్తి దేవాలయం రచ్చపల్లి ఆలయ కమిటీ చైర్మన్ పెర్క రవీందర్ కమిటీ సభ్యులు చింతల తిరుపతి, ఉప సర్పంచ్ భైరి సురేష్, మాజీ ఎంపీటీసీ బెల్లల రోజారాణి - లక్ష్మణ్, వార్డ్ సభ్యులు తాళ్ల రాజయ్య బెల్లాల అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దోనికేని తిరుపతి గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు గుండ రవీందర్, నాయకులు సొల్లు అంజయ్య, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పనులు చేసేది ప్రజా ప్రభుత్వమే..

**- బీఆర్ఎస్ బిజెపితో ఏ పని కాదు..**
**- ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పండి..**
**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

మేకార్తి దినపత్రిక



ప్రజలకు పనిచేసేది పెట్టేది ప్రజాపాలన ప్రభుత్వమేననీ, బీఆర్ఎస్ బిజెపితో ఏ పని కాదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్లోని రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు బ్రిలియంట్ స్కూల్ వద్ద 13, 45, 46, 62 డివిజన్లకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక బృహత్తర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తో పాటు తాను కాంగ్రెస్ నాయకులం కలిసి కరీంనగర్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కరీంనగర్ అన్ని రంగాల్లో తీర్చదిద్దుతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా డివిజన్లను అత్యద్భుతంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని రాజేందర్రావు కోరారు. టిఆర్ఎస్ బిజెపిలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారితో ఏ పని సాధ్యం కాదని ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక ఏ పనైనా మేమే చేసి పెడతామని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు, ఆయా డివిజన్ల ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలిపాక అజయ్ గెలుపు ఖాయమని స్పష్టం చేస్తున్న 11వ వార్డు ప్రజలు

**- కొలిపాక అజయ్ ప్రచారానికి ఉత్సాహ స్పందన**
**- అభివృద్ధికి ఓటు బీఆర్ఎస్‌కు మద్దతు**

మేకార్తి దినపత్రిక

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న కొలిపాక అజయ్ (ఎం.టెక్) ప్రచారం మరింత వేగం పుంజుకుంది. చదువుకున్న యువ నాయకుడిగా, పట్టణంలో మంచి పరిచయాలు కలిగిన వ్యక్తిగా అజయ్‌కు వార్డు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇంటింటా సాగుతున్న ప్రచారంలో ప్రజలు గెలుపే ఖాయమని స్పష్టంగా చెబుతున్నారు. ఎం.టెక్ పూర్తి చేసిన అజయ్ అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతున్నారు. పారిశుధ్య సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. వార్డు అభివృద్ధిని వేగవంతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటున్నారు.

**- బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులే బలం**

బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తమకు ప్రధాన బలమని స్థానికులు అంటున్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్య సేవల్లో వచ్చిన మార్పులు ప్రజలకు కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. ఆ అభివృద్ధిని కొనసాగించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థికే మద్దతు ఇవ్వాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**- తల్లిదండ్రుల అనుభవం సేవలో కొనసాగింపు**

అజయ్ ప్రచారంలో ఆయన తల్లిదండ్రులు ఇద్దరూ చురుగ్గా పాల్గొంటున్నారు. గతంలో వార్డు మెంబర్ స్థాయి నుంచి కౌన్సిలర్ స్థాయి



వరకు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన అనుభవం వారికి ఉంది. ఆ అనుభవంతో ప్రజల సమస్యలు తమకు బాగా తెలుసునని, అభివృద్ధి పనులు ఆగకుండా సాగాలంటే ప్రజల విశ్వాసమే కీలకమని వారు పేర్కొంటున్నారు.

**- ప్రజాసేవలో నిలకడైన కుటుంబ నేపథ్యం,కొలిపాక కుటుంబం**

కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవలో చురుగ్గా కొనసాగుతోంది. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులుగా ఈ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వార్డు స్థాయి సమస్యల నుంచి మున్సిపల్ స్థాయి అభివృద్ధి పనుల వరకు వారి సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

**- పార్టీ శ్రేణుల సంపూర్ణ మద్దతు**

బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన కొలిపాక శ్రీనివాస్ తనయుడైన అజయ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. యువత, మహిళలు, సీనియర్ పౌరులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొంటూ అజయ్‌కు అండగా నిలుస్తున్నారు. చదువు, అనుభవం, సేవాభావం కలిసిన నాయకుడిగా కొలిపాక అజయ్‌పై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని స్థానికులు అంటున్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రారంభమైన అభివృద్ధిని కొనసాగించగల నాయకుడిగా అజయ్ విజయం ఖాయమని, గెలుపే తథ్యమని వార్డు ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో నూటికి నూరు శాతం మున్సిపాలిటీలు కార్పొరేషన్లు గెలుస్తాం : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**- అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు : మంత్రి లక్ష్మణ్ కుమార్**
**- మంత్రులు ఇరువురికి ఘన స్వాగతం పలికినా జువ్వాడి సోదరులు**

మేకార్తి దినపత్రిక

జగిత్యాల జిల్లా మెట్పల్లి మున్సిపల్ ఎన్నికల్లో వందకు వంద శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటదని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లా తోకలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు జువ్వాడి సోదరులు ఘన స్వాగతం పలికారు అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని మున్సిపాలిటీ ఎన్నికల్లో 100శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. తన రాజకీయ అనుభవం లో అధికార పార్టీకి లోకల్ బాడీ ఎన్నికల్లో ఇలాంటి పాజిటివ్ ఉండడం అరుదు అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీకి చెప్పుకోవడానికి ఏమీ లేదని మంత్రి ఉత్తమ్ తెలియజేశారు మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నారని తెలుపుతూ పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ పోటీ పై మంత్రి స్పందించారు. రెబల్స్ పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విజయానికి వచ్చే ఇబ్బంది ఏమీ లేదని మంత్రి స్పష్టం చేశారు. మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుందని బిజెపి చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ మెట్పల్లి మున్సిపాలిటీ లు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రెండు మున్సిపాలిటీలను అభివృద్ధి సంక్షేమం లో నెంబర్ వన్ స్థానంలో ఉంచేలాగా నేను చూస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత మీదని జువ్వాడి నర్సింగరావు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు

# లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన

మేకార్తి దినపత్రిక



లిల్లీపుట్ పాఠశాల ఆర్మూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆర్మూర్ సీఐ సత్యనారాయణ విద్యార్థులు కచ్చితంగా ఎమర్జెన్సీ నెంబర్ గుర్తుంచుకోవాలని ఎప్పుడైనా ఆపదలో వచ్చినప్పుడు ఆ యొక్క నెంబర్ను డయల్ 100 చేయడం మంచిదని ఇది కూడా విద్యార్థులుగా తమ వశీతు బాధ్యతగా ఇతరులకు తెలియజేయాలని ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని అది తమ కనీస బాధ్యత అని సైబర్ సేఫ్టీ గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పోలీసు యొక్క బాధ్యత సమాజంలో చాలా విలువైనదని వారిని గౌరవించడం మన బాధ్యత అని ముఖ్యంగా పోలీస్ స్టేషన్ సందర్శించడం విద్యార్థులకు కనీస అవగాహన కల్పించడం కోసం విద్యార్థులకు తీసుకెళ్లామని దీనివలన ధనవంతుగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్ గురించి అంతేకాకుండా పోలీసు వృత్తిపట్ల విద్యార్థుల మంచి స్ఫూర్తి పెంపొందుతుందని అంతేకాకుండా ఇలా సందర్శించడం వల్ల భవిష్యత్తులో పోలీసు వృత్తి పట్ల మంచి నైపుణ్యత కలిగి పిల్లలు కూడా ఉద్యోగంలో స్థిరపడాలని తను ఆశిస్తున్నాడని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ గారు పాఠశాల క రెస్పాండెంట్ రామకృష్ణ పాఠశాల ప్రిన్సిపాల్ దాసు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ‘క్రిష్ 4’కి అంగీకారం?

తన దగ్గరికి వచ్చిన ప్రతి అవకాశానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినా.. ఉన్నట్టుండి అదిరిపోయే కథతో తెరపై మెరిసిపోతుంటుంది అందాల తార ప్రియాంక చోప్రా. త్వరలో మహేశ్‌బాబుతో కలిసి ‘వారణాసి’ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి ముస్తాబవుతోందీమె. కొన్ని రోజులుగా ప్రియాంక ‘క్రిష్ 4’లో భాగం కాబోతున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఆమె ‘క్రిష్ 4’లో నటించడానికి అంగీకారం చెప్పిందని, మళ్లీ హిందీ చిత్రపరిశ్రమలోకి రావడానికి ప్రియాంక చాలా ఉత్సాహంగా ఉందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యాక్షన్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. అంతరిక్ష నేపథ్యం, టైమ్ ట్రావెల్ కథగా ఈ సినిమా ఉండనుందని, త్వరలో చిత్రీకరణను మొదలెట్టనున్నారని సమాచారం. మరి మానవాతీత శక్తులు కలిగిన క్రిష్‌తో ప్రియాంక విన్యాసాలు చేస్తుందో లేదో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.

# రూ.120 కోట్లతో తెలుగులోకి ‘టాక్సిక్’

‘కేజీఎఫ్’ విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న కొత్త చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’. గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర తెలుగు థియేట్రికల్ హక్కుల్ని నిర్మాత దిల్‌రాజు రూ.120కోట్లకు సొంతం చేసుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “కేజీఎఫ్’ సినిమాల తర్వాత యశ్ మార్కెట్ చాలా పెరిగింది. నాలుగేళ్ల తర్వాత ఆయన నుంచి రానున్న ఈ ‘టాక్సిక్’ కోసం ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడిలాంటి సినిమాని మా ఎస్వీసీ బ్యానర్ ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల చేయనుండటం చాలా ఆనందంగా ఉంది” అన్నారు. ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామా సినిమా. కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో అనువాదమవుతోంది. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. రాజీవ్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.




## ఒకే పాత్ర.. ముంబయి నేపథ్యం



కథానాయకుడు బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని కలయికలో ఓ సినిమా పట్టాలెక్కనుంది. ‘వీరసింహారెడ్డి’ విజయం తర్వాత ఈ ఇద్దరి కాంబోలో రూపొందనున్న కొత్త చిత్రమిది. వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. దీని కోసం తొలుత చారిత్రక కథను అనుకున్నప్పటికీ బడ్జెట్ పరిమితుల వల్ల దాన్ని పూర్తిగా పక్కకు పెట్టి సరికొత్త కథను సిద్ధం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది ముంబయి నేపథ్యంలో సాగే స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. బాలయ్య గత చిత్రాల్లా కాకుండా ఆయన దీంట్లో ఒకే పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. ఈ చిత్రం మార్చి తొలి వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# అగ్ర హీరోలు కలిసి..

## అంచనాలు పెంచుతూ.. క్రేజీ సినిమాలివే!

అగ్ర హీరోలు కలిసి నటిస్తే ప్రేక్షకులకు పండగే. ఓ నటుడి సినిమాలో మరో కథానాయకుడు కొన్ని నిమిషాల పాటు కనిపించినా ఆనందమే. అలా చిరంజీవి- వెంకటేశ్‌లు ఇటీవల ‘మన శంకరవర ప్రసాద్ గారు’తో సందడి చేసిన సంగతి తెలిసిందే. మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఇద్దరు హీరోలతో సిద్ధమవుతూ అభిమానుల్లో అంచనాలు పెంచుతున్నాయి. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. అవేంటో చూసేద్దాం..



**ధనుష్- మమ్ముట్టి**

కోలీవుడ్ హీరో ధనుష్ ప్రధాన పాత్రలో ‘అమరన్’ ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. ‘#D55’ వర్కింగ్ టైటిల్. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్మట్టి ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి పల్లవి, శ్రీలీల హీరోయిన్లు. మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.

**మమ్ముట్టి- మోహన్‌లాల్**



మలయాళ చిత్ర పరిశ్రమకు రెండు కళ్లలాంటి మమ్ముట్టి- మోహన్‌లాల్ మరోసారి కలిసి నటించారు. దేశభక్తి నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ‘పేట్రియాట్’ (ఁఫ్‌తీఅశీ)లో వీరిద్దరినీ చూడొచ్చు. మహేశ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగులోనూ ఏప్రిల్ 23న విడుదల కానుంది.

**రజనీకాంత్‌తో వీళ్లు..**

రజనీకాంత్ హిట్ మూవీ ‘జైలర్’లో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ తదితరులు అతిథి పాత్రలతో అలరించారు. దానికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ‘జైలర్ 2’ లో వీరితోపాటు



విజయ్ సేతుపతి కూడా నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో నటిస్తున్నారని సమాచారం. హీరోకి ప్రాణ స్నేహితుడిగా ఆయన కనిపిస్తారంటూ రూమర్స్ వచ్చాయి.

**రజనీ- కమల్**



కెరీర్ ప్రారంభంలో కలిసి నటించిన రజనీకాంత్ - కమల్‌హాసన్ .. నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే సినిమాలో కనిపించనున్నారు. ఈ మల్టీస్టారర్‌కు ‘జైలర్’ ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించనున్నారని టాక్. ఇంకా చర్చలు జరుగుతున్నాయని, అవి కొలిక్కి రాగానే నిర్మాతలే ప్రకటిస్తారని ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్ కుమార్తె సౌందర్య తెలిపారు.

**చిరు- మోహన్‌లాల్!**



‘వాల్తేరు వీరయ్య’ తర్వాత చిరంజీవి - దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా ఖరారైంది. పూర్తిస్థాయి యాక్షన్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలోని మరో కీలక పాత్ర కోసం మోహన్‌లాల్ ను అనుకుంటున్నారని సమాచారం. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది.

# దిల్లీ ప్రేమ కథలో?

అదితీరావ్ హైదరీ.. దిల్లీ అబ్బాయితో ప్రేమలో పడిందా? తన ప్రియుణ్ని త్వరలో పరిచయం చేయనుందా? అదితి ప్రేమలో పడడం ఏంటనే కదా మీ అనుమానం? ఇదంతా తన రాబోయే ప్రాజెక్టు గురించే. కొంకణా సేన్ శర్మ దర్శకత్వంలో రూపొందుతోన్న ఓ సిరీస్‌లో అదితి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణకు సంబంధించిన సన్నాహాలు కూడా ప్రారంభమైనట్లు తెలుస్తోంది. “దిల్లీలో జరిగే ఓ రొమాంటిక్ కామెడీ డ్రామాగా దీన్ని జయదీప్ సర్కార్‌తో కలిసి కొంకణా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో నటుడు బరున్ సోబ్తి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆధునిక కథగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ప్రతి పాత్ర సరికొత్తగా ఉండనుంద”ని అదితి సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి నిజంగానే అదితి దిల్లీ అబ్బాయితో ప్రేమలో మునిగితేలబోతుందా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com